వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 09 జూలై 2025


## శాంతిభద్రతలకు సహకరించండి : డిఎస్పి

**కురబలకోట, జులై 8 ప్రభాతవార్త :**



అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతిభద్రతలకు భంగం కలగకుండా సహకరించాలని మదనపల్లె డిఎస్పి మహేంద్ర సూచించారు. మంగళవారం సాయంత్రం తెట్టు గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీసులకు ప్రజల మద్య సహకారం ఉన్నప్పుడే గ్రామంలో శాంతభద్రతలు నెలకొంటాయన్నారు. గ్రామంలో మద్యం, అక్రమ విక్రయాలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు ప్రమాదకరమైన వాటికి దూరంగా ఉండాలని, ఎవరైనా వాటి జోలికి వెలితే పోలీసులకు సమాచారం అందిస్తే వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వేదించడం చట్టరిత్యా నేరమని అలాంటి ఘటనలకు ఎవరైనా పాల్పడితే 100, 112కు కాల్ చేయాలని కోరారు. దిశయాప్‌ను మొబైల్స్‌లో డౌన్‌లోడు చేసుకోవాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ జట్టుకు రీజెన్సీ నలంద విద్యార్థిని ఎంపిక

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



జాతీయ స్థాయి క్రికెట్ జట్టుకు రాజంపేటకు చెందిన రీజెన్సీ నలంద ఎంపీసీ విద్యార్థిని, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థిని చింతా రెడ్డి భవిత రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా భవితారెడ్డిని కళాశాల యాజమాన్యం మంగళవారం ప్రత్యేకంగా అభినందించింది. ఈ అమ్మాయి కి 68 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్తాయి అండర్ 19 విభాగం లో క్రికెట్ లో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి లో ఎంపిక అయిన ఈ సంధర్భంగా రీజెన్సీ నలంద విద్య సంస్థల అధినేత (ఛైర్మెన్) డా. జి. యన్ నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారాయుడు ఫిజికల్ డైరెక్టర్ సాదు అరవింద సాయి,కళాశాల అధ్యాపక బృందం, అధ్యపకేతర బృందం ఆభినందన లు తెలిపారు.

# పేదరిక నిర్మూలనే.. రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..!



**కడప కలెక్టరేట్, జులై 8, ప్రభాతవార్త: :**

సమాజంలో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించిందని, సూపరిపాలంలో భాగంగా ప్రజాస్వామ్య బద్దంగా, ప్రజల కోసం పని చేస్తోందని.. ఆ దిశగా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని.. రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారసులుగా ఉన్న అధికారులు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి4 కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై... అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై దాదాపు అన్నింటినీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో అన్ని రకాల ఇరిగేషన్ కాల్వల పనులను, గ్రామీణ రోడ్లు, కాంపౌండ్ వాల్స్, స్మశానాల ప్రహరీలు వంటి నిర్మాణాలను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు. అధిక మొత్తంలో మెటీరియల్ కాంపోనెంట్స్ ను వినియోగిస్తూ.. అన్ని రకాల ప్రాధాన్యత పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనేక అంశాలపై అధికారులతో సమీక్షించడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నిర్మించే గోకులం భవనాలు, ఎన్టీఆర్ హౌసింగ్ పథకం ద్వారా నిర్మించే గృహాలకు.. సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తే.. పథకం అమలు సమర్థవంతంగా అమలు అవుతుందన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ కడప కార్పోరేషన్ పరిధిలోని రైతులకు మినీ గోకులల నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, వాటి వల్ల ఒనగూరే లబ్ధిపై సంబంధిత శాఖల అధికారులు సచివాలయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలో సీజన్ల వారీగా పండిస్తున్న పంటలపై తెగుళ్ల నివారణ, ఎరువుల వాడకం సాగుబడి యాజమాన్యంపై రైతుల్లో పూర్తి స్థాయి అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆ దిశగా వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని మంత్రికి తెలియజేసారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. సదరం ఎంట్రీలు ఆన్ లైన్ లో.మూడు సార్లు చేస్తే.. తర్వాత ఎంట్రీలు చేయడానికి సైట్ లో అవకాశం లేదని.. ఈ ఈ సాంకేతిక సమస్యని పరిశీలించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పౌర సరఫరాల శాఖలో జిల్లాలో చాలావరకు లబ్ధిదారులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, సబ్సిడీ గ్యాస్, రేషన్ సరుకుల పంపిలోను, అలాగే రేషన్ కార్డులు పొందడంలోను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. మంత్రిగారు ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌బుక్ ప్రభుత్వానికి భయపడేది లేదు



**పులివెందుల,జూలై 8, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఉన్న రెడ్ బుక్ ప్రభుత్వానికి బయటపడేది లేదు అని అన్యాయాన్నీ న్యాయ పోరాటం ద్వారా ఎదుర్కొందాం అని మీ సమస్యలు ఎప్పుడైనా నాతో చెప్పాలనీ మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వం అనిమాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా దర్బారులో వైసీపీ శ్రేణులతో అన్నారు. జిల్లా రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఉదయం ఇడుపుల పాయ లోని వ్యవసాయ క్షేత్రంలోనీ వైయస్సార్ సమాధి వద్ద తల్లి వైయస్ విజయమ్మ , వైయస్ భారతి మరియు కుటుంబ సభ్యులతో కలిసి నివాళాలు అర్పించారు. అనంతరం పులివెందుల లోని వైయస్ జగన్ క్యాంప్ కార్యాలయం కు చేరుకొని ప్రజా దర్బార్ లో పాల్గొన్నారు. ఇకపై ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని ప్రజల్లోనే తిరుగుతూ ప్రభుత్వం వైఫల్యాలను ఎండ గడుతూ ప్రజల తరుపున పోరాటం సాగిస్తామని తెలిపారు. చక్రాయపేట మండలం లోని గండి క్షేత్రం పునర్నిర్మాణ పనులు 95 శాతం పూర్తి అయ్యాయని మిగిలిన ఐదు శాతం పనులు నిలిచిపోవడం వెంటనే ప్రభుత్వం పూర్తి చేసేలా వత్తిడి తెస్తామన్నారు. సాయంత్రం మూడు గంటల కు హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకి బయలుదేరి వెళ్లిపోయారు. వైసీపీ ముఖ్యనేతలతో ముఖ్య నాయకులతో వైఎస్ జగన్ జిల్లా రాజకీయ విషయాలపై చర్చించినట్లు సమాచారం. అక్కడికి వచ్చిన జనం జగన్ కలిసేందుకు భారీగా రావడంతో తోపులాట జరగడంతో కిటికీ అద్దాలు ధ్వంసం అయ్యాయి.ప్రజలను అదుపు చేయడానికి పోలీసులకు తలకు మించి భారం అయింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు రోజుల పర్యటన ముగియడంతో పోలీస్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్

**వేంపల్లె:జులై 08:(ప్రభాత వార్త)**




తన సంక్షేమ పాలన ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్రా వేసుకున్నారని ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. మంగళవారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకుని తల్లి విజయమ్మతో కలిసి తండ్రికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ పనిచేశారని, ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారన్నారు. రాష్ట్రంలో కాకుండా దేశంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు వైఎస్ఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన పరిపాలన, పథకాలతో కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, జలయజ్ఞం లాంటి పథకాలు వైఎస్సార్ మార్క్ అని అన్నారు. ఆయన చనిపోతే, ఆయన అభిమానులు 700 మంది ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ మరణం తర్వాత హైదరాబాద్ లోని మెమోరియల్ ఏర్పాటు కలగానే మిగిలిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి లేఖలు రాసినట్లు తెలిపారు. వైఎస్ఆర్ మెమోరియల్ ఏర్పాటుకు విజ్ఞప్తి చేశారన్నారు. ఈ విషయం తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి, పులివెందుల సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాస్ మంత్రి మండిపల్లి

## ప్రజా దర్బార్లతో ప్రత్యేకముద్ర

**దూకుడే తారక మంత్రం చంద్రబాబు దారిలో ...లోకేష్ బాటలో...**

**రాజంపేట, జూలై8 ప్రభాతవార్త**



అధికారం ఉన్నా అహంకారం కనిపించదు. మంత్రి అయినా డాబు దర్పం ప్రదర్శించరు. నిరంతరం ప్రజలతో మమేకం అవుతారు .నియోజవర్గంలో ఉన్నా ,రాజధాని లో ఉన్నా ప్రజాదర్బాల్లో ఉండాల్సిందే. ఒకవైపు పార్టీకి ప్రాధాన్యమిస్తూనే మరోవైపు మంత్రిగా శాఖపరమైన పనులు చూస్తూనే జనంలో ఉంటారు. ఎన్నికల ముందు దూకుడే .మంత్రిగా పదవి దక్కినా దూకుడే.ఆయన తారక మంత్రం దూకుడు. ఆయనే రాయచోటి శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అందరూ ప్రేమతో పిలిచే రాముడు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది .ఏడాది పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోస్టుమార్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రెండో సంవత్సరంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. నిరంతరం ప్రజల్లో ఉన్న వారికే భవిష్యత్తు అని మంత్రులు శాసనసభ్యులు, పదవులు ఉన్నవారికి సిఎం హితబోధ చేశారు.అయితే మంత్రిగా మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి నిరంతరం జనంలోనే ఉంటారు. నియోజకవర్గం లో ఉన్నట్లయితే తెల్లవారిన మొదలు రాత్రి దాకా ప్రజల కోసం సుదీర్ఘంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తారు. నివాసంలో ఉంటే ఉదయం ఏడు గంటల నుంచి ప్రజలతో మమేకం అవుతారు. ఎంత బిజీగా ఉన్నా ప్రజలను కలుసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తారు. ఆ తర్వాత పార్టీ పరమైన పనులు, మంత్రిగా బాధ్యతలు నిర్వహించడంలో కూడా క్షణం తిరిగి లేకుండా పనిచేస్తారు. మే నెలలో జరిగిన మహానాడులో మంత్రిగా క్రియాశీలక పాత్ర పోషించారు. మంత్రిగా సొంత జిల్లాలో పార్టీ అధినేత ఆదేశాలను తూచా తప్పకుండా పాటించారు. కనీసం లక్ష మందికి వంటి చేత్తో భోజనం ఏర్పాటు చేసి శభాష్ అనిపించుకున్నారు . మరలా నెలలోపే వైజాగ్లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి యువబాస్ నారా లోకేష్ ఆదేశాలతో ప్రత్యేకంగా కార్యకరణ చేపట్టి అక్కడే మకాం వేసి ఇచ్చిన బాధ్యతలను పూర్తి చేశారు. వైజాగ్ లో సీఎం ఆదేశాలతో రవాణా, క్రీడల శాఖ ద్వారా పనులను వేగంగా నిర్వర్తించారు. ఉమ్మడి కడప జిల్లాలో గతంలో పనిచేసిన మంత్రులకు భిన్నంగా పనిచేస్తున్నారు. రాయచోటి నుంచి మొదటిసారి మంత్రిగా చాన్స్ దక్కడంతో పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల మంత్రిగా మమేకమై పనిచేస్తున్నారు. గతంలో ఉమ్మడి కడప జిల్లాలో తెలుగుదేశం హయాంలో కడప నుంచి రామచంద్రయ్య, జమ్మలమడుగు నుంచి శివారెడ్డి, రామసుబ్బారెడ్డి, రాజంపేట నుంచి పసుపులేటి బ్రహ్మయ్య, రైల్వేకోడూరు నుంచి సరస్వతి మంత్రులుగా పని చేశారు. వారిలో బద్వేల్ మంత్రిగా వీరారెడ్డిని వ్యాఖ్యానించేవారు. మంత్రిగా ఉన్నా నియోజకవర్గంలో ఎక్కువగా ఉండాలని కోరుకునేవారు. అయితే జిల్లాలో ఎక్కడి నుంచి సమస్య పరిష్కారం కోసం ఎవరు వెళ్లినా వీరారెడ్డి తక్షణం స్పందించేవారు. పని పూర్తి చేసి మరల సమాచారం ఇచ్చేవారు. ఆ తర్వాత నేడు మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిత్యం ప్రజల్లో కలిసిపోతున్నారు. ఎన్నికల ముందు ఎంత దూకుడుగా వ్యవహరించి టికెట్ దగ్గించుకున్నారో అదే దూకుడు తెలుగుదేశం అధినాయకత్వాన్ని ఆకట్టుకుంది. మండిపల్లి గెలుపే ఒక రికార్డు అనుకుంటే మొదటి జాబితాలోనే మంత్రి పదవి తగ్గడం ఆయనకు జాక్ పాట్. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని కుయుక్తులు పన్నినా పార్టీ అధినాయకత్వం రాంప్రసాద్ రెడ్డి వ్యవహార శైలి దూకుడు అని, ఒకరు జోలికి వెళ్ళరని, ఆయన జోలికి వెళ్ళితే వదలరని చెప్పిందంటే రాంప్రసాద్ రెడ్డి పై వారికి ఎంత గురి ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారం వచ్చి ఏడాది దాటిపోయింది. ఇక నాలుగేళ్లు మిగిలి ఉంది. నియోజకవర్గ అభివృద్ధి పై రామ ప్రసాద్ రెడ్డి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజల్లో దూసుకుపోతున్నా అదే వేగం అభివృద్ధి విషయంలో కూడా చూపించాల్సిన బాధ్యత ఆయన ముందుంది.అంతకంటే ముఖ్యంగా తన హయాంలో మంత్రిగా, రాయచోటి శాసనసభ్యునిగా రాంప్రసాద్ రెడ్డి తనదైన ముద్ర వేసినప్పుడే సరైనోడు అంటారు. ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోతారు. రాజకీయ వారసత్వానికి సరైనోడు అంటారు. సన్నిహితులు ఇష్టంగా పిల్చుకునే రాముడు రాజకీయ జీవితంలో కూడా నియోజకవర్గంలో రామ పాలన నిరూపించుకుంటే రాజకీయ జీవితంలో తిరుగుండదు.



## పార్టీ నేతలతో ఇష్టా గోష్టిగా జగన్

**రాజంపేట, జూలై8 ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా పర్యటనకు వచ్చిన వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ నాయకులతో ఇష్ట గోష్టి గా గడిపారు. ఇటీవల పార్టీలో చేరిన రాయచోటి సుగవాసి బాలసుబ్రమణ్యం తో కలిసి పార్టీ నాయకులతో కలిసి ఫోటోలో ఫోజులిచ్చారు. పార్టీ నాయకులతో సంతోషం గడిపారు. పులివెందల పర్యటనలో భాగంగా పాల్గొన్న పార్టీ అధినేతతో కడప ఎంపీ అవినాష్ రెడ్డి ,వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటీ అమర్ నాథ్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి , ఎంఎల్ సి రమేష్ యాదవ్, మాజి ఎంఎల్ఏ కడప అంజద్ బాషా, కడప మేయర్ సురేష్ బాబు, మాజి ఎంఎల్ఏ కోడూరు కోరుముట్ల శ్రీనివాసులు, తదితర వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణాలకు అనుకూలంగా రెవెన్యూ అధికారులు

**బ్రహ్మం గారి మఠం జూలై 8 ప్రభాతవార్త**



బ్రహ్మంగారిమఠం మండలంలో అసైన్మెంట్ ద్వారా పేదలకు ఇచ్చిన డీకేటి పట్టాలను రద్దు చేయడాన్ని ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ2002, 2007, 2008 సంవత్సరంలో ఎస్సీ, బీసీ, ఓసిలకు అసైన్మెంట్ లో అర్హులైన పేదలకు ఇచ్చిన డీకేటి పట్టాలు రద్దు అయ్యాయని రెవెన్యూ అధికారులు అనడం చాలా దుర్మార్గమయిన విషయం. అయితే కొంతమంది రాజకీయ నాయకులు, ఆర్థిక బలం కలిగిన వారివి మాత్రం నేటికీ ఆన్లైన్ కొనసాగుతున్నాయి కానీ రెవెన్యూ అధికారులకు వారి ఆన్లైన్ ను తొలగించే బాధ్యత లేదా అంటూ ఆయన అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో చాలా రికార్డులు కూడా తారుమారు అయ్యాయని వీటి పైన కూడా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ భూ సమస్యల పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి 17 సంవత్సరాలుగా పరిష్కారం కానీ అసైన్మెంట్ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు ఎమ్మెల్యే మీద అనేక ఆశలు పెట్టుకున్నారని ప్రస్తుత సమయంలో తమ భూములు తమకు దక్కుతాయన్న ఆశతో ఉన్నారని ఎమ్మెల్యే మండలంలోని ప్రధానమైన ఈ సమస్య పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి పేదలకు న్యాయం చేయాలని వారు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గురు బ్రహ్మాచారి, సోమిరెడ్డిపల్లి అరవింద్, గురయ్య లు పాల్గొన్నారు.

## మదనపల్లి సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో మాజీ ఆర్డీవో మురళి అరెస్ట్

**బెయిల్ పై విడుదల**

**మదనపల్లె క్రైమ్, జూలై 8 ప్రభాతవార్త.**



మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో మాజీ ఆర్డిఓ మురళిని మంగళవారం తిరుపతి లో సిఐడి అధికారులు అరెస్టు చేశారు. అనంతరం బెయిల్ పై విడుదల చేశారు. సిఐడి డీఎస్పీ వేణుగోపాల్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి సబ్ కలెక్టరేట్లో గత ఏడాది జులై 21 రాత్రి ఫైళ్ల దగ్ధం అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ, మాధవ రెడ్డీలను అరెస్టు చేయగా, ఇప్పుడు మాజీ ఆర్డీఓ మురళిని తిరుపతి కె ఆర్ నగర్లో సిఐడి అధికారులు అరెస్టు చేశారు. మురళికి సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో సిఐడి అధికారులు అరెస్ట్ చూపించి అనంతరం బెయిల్ పై విడుదల చేశారు.





## పారిశుద్ధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి..

**తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలి..**

**సుండుపల్లి, జూలై 08, ప్రభాతవాస్త:**

మండల పరిధిలోని అన్ని గ్రామాలను పారిశుద్ధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ ఈ సందర్భంగా ఆమె మంగళవారం మండల కేంద్రంలో పారిశుధ్య పనులను, డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త నుండి సంపదను చేకూర్చాలని , టౌన్ మరియు గ్రామ పంచాయతీ ల వారీగా డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగు పరచడం నిరంతర ప్రాయంగా బ్లీచింగ్ పిచికారీ చెయ్యాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. విధి విద్యుత్ దీపాలు లేని చోట్ల ఏర్పాటు కు అలానే ఉన్న చోట్ల రిపేర్లు మెంటేనెన్స్ సర్వీసులు, వాహనాల చోదకులకు ట్రాఫిక్ సమస్యలు, నియంత్రణ బస్ షెల్టర్ నందు ప్రయాణికులకు సంబంధించి వసతులు కల్పించడంతో పాటుగా గ్రామీణ ప్రాంతాలలో అవసరమగు కావాల్సిన అభివృద్ధి పనులు వెంటనే చెప్పట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి సురేష్ బాబు, పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు మండల వ్యాప్తంగా వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



## పార్టీలకతీతంగా సమగ్ర అభివృద్ధికి సహకారం

పెనగలూరు జూలై 8 ప్రభాతవార్త



పార్టీలకతీతంగా పెనగలూరు మండల సమగ్ర అభివృద్ధికి ఎల్లప్పుడు తమ వంతు సహాయ సహకారాలందించి విజన్ 2047 స్వర్ణాంధ్ర సాధన కోసం కృషి చేస్తామని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి అన్నారు. మంగళవారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపీపీ కొండూరు సౌందర్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా ఎంపీడీవో విజయరావు మండల అజెండాను చదివి వినిపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారదర్శకత ప్రామాణికం ప్రజల భాగస్వామ్యంతో కూడుకొని పాలన సాగిస్తోందన్నారు. కేకే చౌదరి మాట్లాడుతూ గ్రామ సేవలు అభివృద్ధి చేసేందుకు కోపం బిఫోర్ విధానాన్ని తీసుకొచ్చి సంపన్నుల ద్వారా పేద ప్రజలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కొండూరు విజయ్ రెడ్డి జడ్పిటిసి యుపి సుబ్బరాయుడు తాసిల్దారు అమరేశ్వరిచిట్వేలి ప్రాజెక్టు సిడిపిఓ విజయ జ్యోతి, పలు శాఖల అధికారులు అనే అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

పెనగలూరు జూలై 8 ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా జరుపుకున్నారు.ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కేకు కత్తి రించి జోహార్ వైయస్ఆర్ అఅంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి పెనగలూరు ఎంపీపీ సౌందర్య వైస్ ఎంపీపీ విజయ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవూరు చిన్న వెంగల్ రెడ్డి, మండల ఇన్చార్జి కేత చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

రైల్వేకోడూరు రూరల్, జూలై 8 ప్రభాతవార్త



రాష్ట్ర ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షులు యలగచర్ల శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా రక్తదాన శిబిరంతో పాటు సంఘసేవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరులోని యువత ఉత్సాహంగా అత్యంత ఉత్సాహంగా పాల్గొని రక్తదానాన్ని ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని యలక చర్ల శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,ఉప సర్పంచ్ తోట శివ సాయి, కరిముల్లా, రవూఫ్, రమేష్ నాగేంద్రతోపాటు వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్యం

బద్వేలు, జూలై 8 ప్రభాతవార్త



ప్రైవేట్ ఆస్పత్రులలో వేల రూపాయలు ఖర్చు చేయనవసరం లేదని తొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తచెరువులో జాతీయ డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లార్వా పై ఇంటింటి సర్వే,లార్వా వలన నష్టాలు, శుభ్రతపై అవగాహన, పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యంపై సూచనలు, దోమతెరలతోనే దోమలను నివారించుట, పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవడం, డ్రైనేజ్ కాలువలను పరిశీలించుట, ట్యాంకులను శుభ్రపరచుట, పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కాన్పులకు ప్రైవేటు ఆసుపత్రులలో లక్షల రూపాయలు ఖర్చు చేయనవసరం లేదని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా కాన్పులను చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, సర్పంచ్ అనూష, సిహెచ్ఓ వీణ, ఏఎన్ఎం సునీత, ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా రక్తదాన శిబిరం

మదనపల్లి క్రైమ్ జూలై 8 ప్రభాతవార్త.



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ 76 వ జయంతి పురస్కరించుకొని ఆ పార్టీ యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎన్నటికీ మరువలేని అన్నారు. వైయస్ఆర్సీపీ మహిళా నాయకురాలు అనూష రెడ్డి మాట్లాడుతూ యువత ఐక్యమత్యంగా ఉండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నరేంద్ర (బాబాయ్), బాలాజీ, అశోక్, శరత్ రెడ్డి, రమణ, రాజు, సునీల్, షారుక్, శివ పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత దివంగత నేత

లక్కిరెడ్డిపల్లె; జూలై 08, ప్రభాతవార్త

పేద ప్రజల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రదాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైయస్సార్ 76వ జయంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో వైఎస్ కాంస్య విగ్రహానికి గజమాలలు వేసి నివాళులర్పించి జోహార్ వైయస్ఆర్,జై జగన్ ,జై శ్రీకాంత్ రెడ్డి అంటూ నినాదాలు చేసారు.ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేద ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దస్తగిరి, మాజీ గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్ చంద్రాయుడు,ఉప సర్పంచ్ రాజారెడ్డి, వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు జగన్నాథ నాయుడు , వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు జాకీర్ ,బాబ్జాన్, సాహెబ్, నవాజ్, తన్వీర్, మన్సూర్, సయ్యద్ యిర్షద్, వైఎస్ఆర్సిపి నాయకులు రవి ఆచారి,, వరుణ్ కుమార్, రవి రెడ్డి, దుర్గయ్య, సెల్వరాజ్, సభాపతి నాయుడు, లక్ష్మీ రెడ్డి, ప్రేమ్,విజయ్ పాల్గొన్నారు.



## పుస్తకాల పంపిణీ



తొండూరు జూలై 8 ప్రభాతవార్త:

వై.యస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఊడవగండ్ల గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమ ఆదేశాల ప్రకారం తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరం అయినటువంటి నోట్‌బుక్స్, పలక, పెన్నులు, పెన్సిల్ వారికి పంపిణి చేయడం జరిగింది. అలాగే, చిన్నప్పటి నుంచే విద్యార్థులు బాగా చదివి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని చెప్పారు.ఊడవగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ఏ దైనా అవసరం వస్తే నాకు తెలియజేస్తే ఆ గ్రామ సర్పంచ్ ప్రతిమ దృష్టికి తీసుకెళ్లి పని చెయ్యడానికి నేను ముందు ఉంటానని తెలియజేసారు.

## ఎక్స్ సర్వీస్ మెన్ సమస్యలను పరిష్కరిస్తాం



కడప కార్పొరేషన్ జూలై 8 ప్రభాతవార్త:

దేశానికి సేవలు అందించిన ఎక్స్ సర్వీస్ మెన్‌ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని కడప జిల్లా సైనిక సంక్షేమ అధికారి వి భక్తవత్సల రెడ్డి తెలిపారు. మంగళవారం కడప నగరంలోని జిల్లా సైనిక కార్యాలయంలో కడప జిల్లా సైనిక్ సంక్షేమాధికారి వి.భక్తవత్సల రెడ్డి ని, కడప జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే వి. రావు, ఉపాధ్యక్షులు ఎన్. పుల్లయ్య నాయుడు, జనరల్ సెక్రెటరీ వి.గోవర్ధన్ రెడ్డి, ట్రెజరర్ ఓబులేసు, గౌరవాధ్యక్షులు శివశంకరరావు లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే ఇంతకు మునుపు ఇక్కడే పనిచేసిన జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం డి.రజాక్ ఖాన్ ను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ అధికారి భక్తవత్సల్ రెడ్డి మాట్లాడుతూ ఎర్రముక్కపల్లి సర్కిల్లో ఇంతకు మునుపు ఉన్న మాదిరిగానే సైనిక స్థూపం ఏర్పాటుకు ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ జి.రమేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి. ఆర్ ఖాన్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలి

కడప కార్పొరేషన్ జూలై 8 ప్రభాతవార్త:



కడప నగరం మహావీర్ సర్కిల్ లోని ఆర్టీసీ బస్టాండ్ రహదారిలో భారతదేశం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మిసైల్ మాన్, భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలను మరువలేమన్నారు. ఇటువంటి గొప్ప మహోన్నత వ్యక్తి విగ్రహం కడప నగరంలో లేదన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను కోరారు.

## వైయస్సార్ కు ఘనంగా జయంతి వేడుకలు



ముద్దనూరు. జూలై 08. ప్రభాతవార్త:

స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలలో వైసీపీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. మాట్లాడుతూ పేద ప్రజల గుండె చప్పుడు ఆశాజ్యోతి రైతు బాంధవుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలతో ఘనంగా వైసీపీ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి,రామరెడ్డి,భాస్కర్ రెడ్డి,తిరుమల రెడ్డి, ఆగుడూరు రమేష్,గోపాల కృష్ణయ్య,పరమేశ్వర రెడ్డి,నాగమనాయుడు, కిరణ్, రమణ యాదవ్,ప్రతాప్, మునెయ్య,సూర్యముని రెడ్డి,శేఖర్ రెడ్డి ,వెంకట్ ఆర్ట్స్, రమణ, రఘురామిరెడ్డి, శ్రీనివాసులు, నరసింహ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయం




ముద్దనూరు. జూలై 08. ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా మండల సిబ్బంది పని చేయాలని పంచాయతీరాజ్ అచీవ్మెంట్ ఇండెక్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండల ప్రజా పరిషత్ సభ భవనంలో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం మండల సిబ్బంది తో 2023 24 మధ్య కాలంలో గ్రామపంచాయతీల అభివృద్ధి పై చర్చించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వివిధ రంగాలలో ఉత్తేజపరిచి గ్రామపంచాయతీలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి పరిపూర్ణ అరుంధతి, డీ.టీ వరద కిషోర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, హౌసింగ్ ఏఈ ప్రతాప్ రెడ్డి, పశు వైద్య అధికారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ముద్దనూరు. జూలై08. ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన సంగిరెడ్డి చిన్న బాలిరెడ్డి ఆదివారం సాయంత్రం చెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కిందపడి గాయాలు అవడంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చి ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా సోమవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గిరిజన తాండాలలో సుపరిపాలన ప్రచారం



తంబళ్లపల్లె జూలై 8 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి, అన్నగారిపల్లి పంచాయతీలలోని గిరిజన తాండాలలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఏటిగడ్డతాండా, రేకలకుంట తాండాలతోబాటు అన్నగారిపల్లి లో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు కాలా నారాయణ, బేరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. వైకాపా అరాచక పాలనలో తంబళ్లపల్లెను నిలువునా దోచేశారని నేటి కూటమి ప్రభుత్వం తంబళ్లపల్లె ఇంచార్జ్ జయచంద్రారెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని మరింత అభివృద్ధికి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేంద్ర నాయుడు, యువ గళం నేత బాలాజీ, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి మధు నాయుడు, మల్లి కొండనాయుడు, సోమశేఖర్ నాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పుస్తకాల దందాను అరికట్టాలి

ఎడ్యుకేషన్ జూలై 8 ప్రభాతవార్త :



కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్ వద్ద విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండోవ రోజు రీలే నిరాహార దీక్షకు మద్దతు పలికిన ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి బాబులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తూ ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా ప్రైవేట్ పాఠశాలలకు అనుమతిలిస్తూ గవర్నమెంట్ విద్యాసంస్థలను మూయించే విధంగా తయారవుతున్న విద్యాశాఖ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. భవిష్యత్తులో అన్ని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా భారీ ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం , రాష్ట్ర ఉపారాధ్యక్షుడు హేమ సుందర్ రాజు,బీసీ సంక్షేమ సంఘం చేనేత విభాగం అధ్యకుడు వీరా బాస్కర్, వెంకటస్వామి,యువజన అధ్యలు రామంజనేయులు, పవన్ కుమార్ మనీ తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రికలు ఆవిష్కరణ



ఎడ్యుకేషన్ జూలై 8 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యల పరిష్కరించాలని జూలై 10వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ నందు జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిడియస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పిడియస్ యు జిల్లా అధ్యక్షుడు ఎన్. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం యోగివేమన విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయింది విద్యారంగ సమస్యలు అపరిస్క ృతంగానే మిగిలి ఉన్నాయి. జీవో నెంబర్ 77వలన పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు పీజీ విద్యకు దూరమవుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జూలై 7న అన్ని జిల్లా కేంద్రాల్లో, జూలై 10న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నగర నాయకులు మహేష్,శాంత్, జ్యోతి బస్,పెరుమళ్,విక్కీ, రియాజ్ అహ్మద్, రమణ, సురేంద్ర పాల్గొన్నారు.

## టిడిపి, అభ్యర్థి మార్పు వల్లే పార్టీ ఓటమి



సిద్ధవటం జూలై, 8 ప్రభాతవార్త

నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి మార్పు వల్లే పార్టీ ఓటమి చెందినట్లు గుర్తించామని సిద్ధవటం మండల టిడిపి పరిశీలికుడు పులేల రమేష్ బాబు పేర్కొన్నారు మండల కేంద్రమైన సిద్ధవటంలో టిడిపి నేత మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష స్వగృహం నందు టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి, మండల పరిశీలకుడు పులేల రమేష్ బాబు పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ, మండల మున్సి పాలిటీ, గ్రామస్థాయి, రాష్ట్ర స్థాయి పదవుల్లో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు పదవులను కట్టబెట్టేందుకు గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ వివరాలు సేకరిస్తున్నామని సిద్ధవటం మండలంలో టిడిపి పార్టీకి మంచి బలమైన ఓటు బ్యాంకు ఉందని అయితే జరిగిన సార్వత్రిక ఎలక్షన్లో టిడిపి అభ్యర్థి మార్పు వల్లే ఓటమి చెందామని ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్న కూడా సిద్ధవటం మండలంలో సొమ్ము ఒకటిది సోకొకడిది అన్నట్లుగా మన పార్టీ అధికారంలో ఉన్న కూడా ఇక్కడ వైసిపి ఆదిపత్యం చలామణి చేస్తున్నట్లు కార్యకర్తలు నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. కార్యకర్తల అభిప్రాయం రాష్ట్ర అధినాయకత్వానికి సమాచారం తెలిపి త్వరలో నియోజకవర్గ ఇన్చార్జ్ అభ్యర్థిని ప్రకటించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఖాజా పీర్, బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి, గోనెపల్లె చిన్న సిద్దయ్య టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, తదితర మండల టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి సందర్భంగా అన్నదానం

కడప కార్పొరేషన్ జూలై 8 ప్రభాతవార్త:

ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ లు కల్పించి, వారి ఉన్నత చదువులకు మాజీ సీఎం వైఎస్ఆర్ బాటలు వేశారని వైసీపీ ఎన్నారై నేత ఇలాహి గుర్తుచేశారు. సౌదీ అరేబియా జుబైల్ ప్రాంతంలో ఉన్న అకియాకునో కాంపెని క్యాంపులో కడపకు చెందిన షేక్ ఇలాహి ఆధ్వర్యములో దివంగత సీఎం వై.యస్. ఆర్ ఫొటోకు పూలమాలతో నివాళిలు అర్పించారు. అనుయాకినో కంపెనీ 100 మంది కార్మికులకు అన్నదానం చేశారు. గ్లోబల్ కన్వీనర్ ఏ.సాంబశివారెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ ల ఆధ్వర్యములో కమిటీలో చేరాలన్నారు. కార్యక్రమములో తాజుద్దీన్, అబ్రార్, ఖ్వాజా, బాషా, కిషోర్, సంతోష్, శ్రీను, మతీవ్, అఫ్జల్, ఆతీఫ్, జాఫర్, ఫైరోజ్, అసిమ్, ఫైసల్ పాల్గొన్నారు.

## అధిక దిగుబడులు పొందవచ్చు



ముద్దనూరు. జూలై 08. ప్రభాతవార్త:

మండల పరిధిలోని బడుగు వారి పల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏడీఏ వెంకటసుబ్బయ్య, ఏవో వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు సాగు చేసే పంటలపై నూతన పద్ధతులను అవలంబిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు కె వి కె శాస్త్రవేత్త డాక్టర్ ఏ వీరయ్య, డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ అంకయ్య కుమార్ అన్నారు. పంటలపై రసాయనిక ఎరువులు తగ్గించి శాస్త్రవేత్తల సూచనల మేరకే రసాయనిక మందులను పంటలపై పిచికారి చేయాలని, ప్రకృతి ఆధారిత పంటలపై రైతులు దృష్టి సారించాలని వివరించారు. రైతులు సాగు చేసిన ప్రతి పంటకు బీమా ఏర్పరచుకోవాలని ఆయా భీమా కంపెనీల ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్క రైతు బీమాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై మోడల్ మేకర్ నుజాహత్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైలులో నుండి దూకి ఇద్దరికీ గాయాలు

యర్రగుంట్ల జూలై 8 ప్రభాత వార్త

యర్రగుంట్ల రైల్వే స్టేషన్ లో కదులుతున్న రైలులో నుండి దూకి ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి.ధర్మవరం వెళ్లేందుకు ప్రొద్దుటూరు నుండి ఓ కుటుంబ ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ రాగ అక్కడ తొందర్లో తల్లి కూతురు మరో రైలు ఎక్కారు ఇది గమనించిన ఆ తండ్రి రైలు దిగాలని కోరగా అప్పటికే వేగాన్ని పుంజుకున్న రైలు నుండి తల్లి కూతురు దూకేశారు. వేగంగా రైలు నుండి తల్లి కూతురు దూకగా తల్లికి గాయాలు కాగా కుమార్తె అపస్మాతక స్థితిలోకి వెళ్ళిపోయింది. ఇది గమనించిన ఆర్.పి.ఎఫ్ ఏఎస్ఐ సలాం,హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాయుడు హుటాహుటిన అక్కడికి పరిగెత్తుకుంటూ వెళ్లి వారికి సపర్యాదాలు చేసి అనంతరం 108 వాహనం లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి వారి ప్రాణాలను కాపాడిన ఆర్పీఎఫ్ ఏఎస్ఐ సలాంకు, హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాయుడు కు బాధిత కుటుంబాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని చేపట్టాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

కురబలకోట, జులై 8 ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని చేపట్టాలని తంబళ్ళపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తెట్టులో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో బాగంగా తెట్టులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లిపేరిట మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. నాటిన మొక్కలు వృక్షాలైతే భవిష్యత్తు తరాలకు లాభం చేకూరుతుందన్నారు. మొదట తెట్టులోని శ్రీ సంతాన వేణుగోపాల్‌స్వామి ఆలయంలో ఆయనతో పాటు టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెట్టులోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధి అన్ని ప్రాంతాల, అన్ని వర్గాల వారికి దక్కేలా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సీడ్ మల్లికార్జున నాయుడు, ఎంపిపి భూదేవి, ఎంపిడిఓ గంగయ్య, ఏపిఎం సుబ్రమణ్యం, గ్రామ సెక్రటరీ రామప్పనాయుడు, మండల కన్వీనర్ వైజి సురేంద్ర, సీనియర్ టిడిపి నాయకులు జ్ఞానోదయ ప్రసాద్‌రావు, మండ్యం వెంకటరమణారెడ్డి, వైజి.రమణ, రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శులు పూసా మోహన్‌రెడ్డి, అయూబ్‌బాషా, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో బ్రహ్మారథం

నిమ్మనపల్లె, జులై 8 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకొన్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు వేసి కార్యక్రమాల పేరుతో చేపట్టిన ఇంటింట తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజాసమస్యలు తెలుసుకొంటూ రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపే దిశగా ప్రజాప్రతినిధులు ప్రజల్లోనే ఉండాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేస్తూ సమస్యలను తెలుసుకొన్నారు. వీరి వెంట మాజీ ఎంపిపిలు రెడ్డప్పరెడ్డి, మల్లికార్జున, రామక్రిష్ణ, జిల్లా మాజీ కోఆప్షన్‌సభ్యులు సుధాకర్‌రావు, పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, మాజీ పార్టీ మండల అధ్యక్షులు రాజన్న, క్లస్టర్ ఇన్‌చార్జ్ మునిరత్నం, బాహుదా అధ్యక్షులు దేవేంద్రరెడ్డి, బిసి సాధికారిత జిల్లా కన్వీనర్ లక్ష్మన్న, టిడిపి నాయకులు ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చెంద్రాయుడు, రెడ్డప్పరెడ్డి, శ్రీరామ్, కొండవంక చెరువు అధ్యక్షులు పుంగనూరు రెడ్డప్ప, మాజీ సర్పంచ్‌లు మహమ్మద్‌రఫి, రమణ, నరేంద్ర, శ్రీరాములు, సర్పంచ్ రెడ్డప్ప, బాహుదా మెంబర్ దామోదర్‌రెడ్డి, భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్లవారిపల్లె పాఠశాల తనిఖీ

రామసముద్రం జూలై 8 ప్రభాతవార్త

మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ లోని మట్లవారిపల్లె జడ్పి హైస్కూల్‌ను మంగళవారం ఇంచార్జ్ ఎంపిడిఓ గఫూర్, ఎంఈఓ 2 ఆంజనేయులు కలిసి విజిట్ చేశారు. విద్యార్థుల హాజరు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి నాణ్యా తను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని, ఆకు కూరలు, కూరగాయలు అప్పటి కప్పుడు తీసుకురావాలని విద్యార్థులకు పెట్టాలన్నారు.ప్రతి విద్యార్థి పోటితత్వంతో రాణించాలని సూచించారు. విద్యా ర్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ గఫూర్, ఎంఈఓ 2 ఆంజనేయులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# నూతన పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

**మైదుకూరు, జులై 08, ప్రభాతవార్త:**
వ్యవసాయ డివిజన్ మైదుకూరు మండలంలోని మిట్టమానుపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలోని మిట్టమానుపల్లి మరియు పప్పనపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.డి.ఏ.ఎ ఫ్.టి.సి బాల సుబ్రహ్మణ్యం, ఏ.డి.ఏ.ఎఫ్.టి.సి రమణారెడ్డి, ఏ.డి.ఏ ఎం. కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్ రెడ్డి, కె.వి.కె శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ మరియు రైతు సేవా కేంద్రం సహాయకులు, గ్రామ రైతులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ రైతులు నూతన పద్ధతులను అవలభించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అలాగే రసాయన ఎరువుల వాడకం తగ్గించి సిపారసు చేసిన మోతాదు మేరకే ఎరువులు వాడుకోవాలి అన్నారు. తదుపరి రమణారెడ్డి, ఏ.డి.ఏ.ఎఫ్.టి.సి కడప మాట్లాడుతూ ప్రతి రైతు క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించి అవసరం మేరకే సూచించిన పరిమాణం మేరకే వాడుకోవాలి అన్నారు. రైతులు జీవ నియంత్రణ పద్ధతులు అనుసరించాలి అన్నారు. వేప నూనె వాడకం మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఎ కృష్ణమూర్తి, నోటిఫైడ్ పంటలకు పంటల భీమా చెల్లించాలని కోరారు. ప్రతి రైతు పంటల భీమా గురించి అవగాహన పొందాలి అన్నారు. పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా నోటిఫైడ్ పంటలకు భీమా ప్రీమియం డబ్బులు ఆయా కంపెనీలకు రైతు వాటా ప్రీమియంను రైతులు చెల్లించాలి అన్నారు. వరి నారు నాటుట కు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలి. రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుంది. అలాగే కాలి బాటలు, నారు కొనలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్, పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో స్థానిక మండల ఈ. బాల గంగాధర్ రెడ్డి వ్యవసాయ అధికారి పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది. జింక్ సల్ఫేట్, జిప్సం 50 సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క ఆర్.ఎస్.కె లో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోమని రైతులకు సూచించారు. మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవలు గురించి వివరించారు. అలాగే. 80 సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది. కె.వి.కె శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ అరటి, పసుపు, మిరప పంటల్లో వచ్చే చీడపీడల గురించి వాటి నివారణ చర్యలు గురించి వివరించారు, పకృతి వ్యవసాయ సిబ్బంది ద్రవ జీవామృతం తయారు చేసుకునే విధానాన్ని డెమో ద్వారా చూపించడం జరిగింది.

## హార్సిలీహిల్స్‌ను రామ్‌దేవ్ బాబాకు అప్పగిస్తే ఊరుకోం

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హార్సిలీహిల్స్‌లో విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :**
పేదల ఊటిగా పేరుపొందిన ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌ను రామ్‌దేవ్ బాబాకు ఇవ్వద్దంటూ సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. మంగళవారం హార్సిలీహిల్స్‌ను ఆయన సిపిఐ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన హార్సిలీహిల్స్‌ను కార్పోరేట్ సంస్థకు అప్పగించద్దంటూ తెలిపారు. ఈమేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కూడా లేఖ రాయడం జరిగిందన్నారు. 165సంవత్సరాల క్రితం హార్సిలీహిల్స్ అనేది ఉమ్మడి కడప జిల్లా కలెక్టర్‌గా ఉన్నటు వంటి హార్సి కొనుగొన్నారని, ఈ హార్సిలీహిల్స్ తిరుమల కొండ కంటే చాలా ఎత్తైన సౌందర్యమైన ప్రదేశమన్నారు. ప్రభుత్వం అభివృద్ధి చేయాల్సింది పోయి కార్పోరేట్ సంస్థకు అప్పగిస్తే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. రామ్‌దేవ్ బాబా హార్సిలీహిల్స్‌కు వస్తే మదనపల్లెలో కాఫీ, టీ కూడా మూసేశారని ఏద్దేవా చేశారు. జిల్లా ఎస్‌పి నియంతగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. నిరసన కార్యక్రమాలు చేపట్టిన వారిపై కూడా నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు చేయడం ఏంటంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, శివారెడ్డి, జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు, క్రిష్ణప్ప, సాంబ, మురళి, మనోహర్‌రెడ్డి, అంజనప్ప, వినయ్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్, బహుజన నాయకులు శ్రీచందు తదితరులు పాల్గొన్నారు.



## ఆషాడమాసం ఉత్సవంలో

**బద్వేలుఅర్బన్, జూలై 8 ప్రభాతవార్త**
ఆషాడమాసం ఉత్సవంలో భాగంగా రెండొవ మంగళవారం సందర్భంగా దుర్గమ్మ దర్శనం ఓం శ్రీ కనక దుర్గాదేవి నమః శ్రీ కనకదుర్గాదేవి ఆలయం.

## ఘనంగా వైయస్ జయంతి వేడుకలు



వైయస్ జయంతి సందర్భంగా అన్నదానం చేస్తున్న వైసీపీ నేతలు

**రాజంపేట, జులై 8 ప్రభాతవార్త**
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.ఆర్. జయంతి వేడుకలు రాజంపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట పట్టణం వై.యస్.ఆర్.సర్కిల్ పాత బస్టాండ్ యందు ఆయన విగ్రహానికి పూలమాల చేసి నివాళి అర్పించి, కేకు కట్ చేసి, అన్నదానం నిర్వహించి, కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి రెడ్డి, సీనియర్ నాయకుడు పోలా రమణ రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ కృష్ణ యాదవ్, రూరల్ కన్వీనర్ భాస్కర్ రాజు, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాపినేని విశ్వనాథరెడ్డి రెడ్డి, వడ్డే రమణ, సురేఖ, మసూద్, జహీద్, జి.యం.సి.శేఖర్, సుబ్బరాజు, బాబు, రఘు రామిరెడ్డి, ఖజా ముదీన్, దాసరి పెంచలయ్య, మూనఫ్, జుబేద్, కొండయ్య, బాలాజీ, హరి కృష్ణ, దండు గోపి, బొజ్జ పెంచలయ్య, హరి, తదితరులు ఉన్నారు.

## తెదేపాతోనే సుపరిపాలన సాధ్యం



**లక్కిరెడ్డిపల్లి; జులై 8 ప్రభాతవార్త**
అభివృద్ధిలో ప్రజల్ని కూడా భాగస్వాముల్ని చేసినపుడే సానుకూల ఫలితాల స్థాయని మండల తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జ్ యనమల మదనమోహన్ అన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లిలోని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మదన మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని సత్వరమే పరిష్కరించడం లక్ష్యంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి, వాటిని పరిష్కరించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఇప్పటికే ప్రకటించిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు షేక్ ఆరిఫ్, మాజీ జెడ్పిటిసి రెడ్డెయ్య యాదవ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్, జెకె రెడ్డి, ప్రతాప్ రెడ్డి విశ్వం, మండల పక్కిరయ్య, డీలర్ అన్వర్, మసూద్, ముక్తార్ అహ్మద్, మహమ్మద్, గురు స్వామి వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, బషీర్, సునీల్, బాబు, కిరణ్, కావలి ఆంజనేయులు, రవిశంకర్ రాయల్, హేమంత్, రమణ, శంకర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి



కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :**
ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహావ్యక్తి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, అనూషారెడ్డిలు తెలిపారు. మంగళవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా తట్టివారిపల్లె వద్ద ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమని, పేదలకు ఇండ్లు, ఫీజు రియంబర్స్‌మెంటు, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీరుణాలు, వృద్దులకు, వికలాంగులకు, వితంతులకు పెన్షన్లు పెంపు లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ జింకా చలపతి, షమీంఅస్లాం, దండు శేఖర్‌రెడ్డి, సర్పంచ్ సిద్దల దీపవేమారెడ్డి, తట్టిశ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ ప్రచార వింగ్ అధ్యక్షులు పోతబోలు నాగరాజ, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, సిద్దల విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ బోరువెల్ మహేష్, వలసపల్లె నాగరాజారెడ్డి, కౌన్సిలర్లు ఆర్.వెంకటశివారెడ్డి, వెంకటరమణ, శివయ్య, రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, సిద్దల వేమారెడ్డి, ఇర్ఫాన్‌ఖాన్, ఎస్ఎ. కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగుకి విశేష స్పందన



**బద్వేలు, జూలై 8, ప్రభాతవార్త**
గత ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా వున్నారనీ, ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారనీ బద్వేలు నియోజకవర్గ టిడిపి యువనేత రితేష్ రెడ్డి అన్నారు. మంగళవారం బద్వేల్ మండలం అనంతరాజుపురం పంచాయతీ లక్ష్మిపాలెం గ్రామంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సాయంత్రం ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. వారి అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తంచేశారు. అదే విధంగా పలువురు ప్రజలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను సత్వరమే పరిష్కారమయ్యేలా చేస్తామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిలో ఎలాంటి రాజీ లేదన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్రాన్నిముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు సుపరిపాలనలో తొలిఅడుగు , కార్యక్రమంలో వివరించటం జరిగింది. ప్రతి పక్షంలో వున్న ప్పుడు ప్రజా సమస్యలపై పోరాడామని. అధికారంలో వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లోనే వుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి, నరసింహనాయుడు, మన్నెం సుధాకర్ రెడ్డి, పేరయ్య , శీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**బద్వేల్ అర్బన్, జులై 8, ప్రభాత వార్త**
దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను బద్వేల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నరసింహ మాట్లాడుతూ అతి చిన్న వయసులో పీసీసీ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖరరెడ్డి పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీగా రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజల గుండెల్లో ప్రతేక స్థానం సంపాదిచారు. ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ఫీజు రీ ఎంబర్స్ మెంట్, మరియు దేశంలో ఏ ముఖ్య మంత్రి చేయనటువంటి సాహసో పెతమైన నిర్ణయంతో రైతు రుణమాఫీ చేశారు, డ్వాక్రా రుణమాఫీ, జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులు కట్టడం, రాజీవ్ ఆరోగ్య శ్రీ, 108 మరియు 104 లు, రైతులకు ఉచిత కరెంట్, వంటి ఎన్నో సంక్షేమ పథకాలు చేసారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి య్. అచ్యుత రాజు, బద్వేల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబవరం సుధాకర్ రెడ్డి, గోపవరం మండలం అధ్యక్షులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో సుపరిపాలన తొలి అడుగు



**యర్రగుంట్ల జులై 08 (ప్రభాతవార్త)**
ప్రతి ఇంటికి సంక్షేమం అందాలన్నా సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశంతో ముందుకెళుతూ, ప్రజలు మెచ్చేలా కూటమి పాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బిరామిరెడ్డి మంగళవారం మండల పరిధిలోని పి. వెంకటాపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల కూటమి బాధ్యులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటా తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సువరిపాలన అందిస్తుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది లో కూటం ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించారు. అనంతరం గ్రామంలోనే మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల మోహన్ రెడ్డి గ్రామ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, గోపాల్ యాదవ్, నాగిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి చంద్రబాబుల రెడ్డి, నాగేంద్ర, వీరారెడ్డి, సత్యనారాయణ యాదవ్, నాగరాజు లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**ప్రొద్దుటూరు అర్బన్, జులై 8 ప్రభాతవార్త :**
టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి మంగళవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పిలుపు మేరకు మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకుంటూ, ఏడాదిగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సర కాలంలోనే కూటమి ప్రభుత్వం దాదాపుగా చాలా వరకు హామీలు అమలు చేసిందని అధికారంలోకి రాగానే సామాజిక ఫించన్ల పెంపు, మెగా డీఎస్సీ, సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా 13,000 నగదు, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాశక్తి, నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈవి.సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మండ్ల మల్లికార్జున రావు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్, బోయ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మునీర్, కమాల్ బాషా, మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, బచ్చల ప్రతాప్, తలారి రమేష్, పగిడాల దస్తగిరి, రిటైర్డ్ ఎస్సై శంకర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

**పులివెందుల, జులై 8, ప్రభాత వార్త:**
కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని నియోజక వర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులివెందుల మున్సిపాలిటీలోని బాకరాపురం, నర్సారెడ్డి పెట్రోల్ బంక్ వెనుక ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తుంది అని ఒక పక్క అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగు లెత్తిస్తూ మరో వైపు ప్రజా సంక్షేమం కోసం పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే వారి వద్ద నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో పులివెందుల మున్సిపాలిటీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు..**
పట్టణంలోని వైసీపీ నుంచి ఒక పది కుటుంబాలు బిటెక్ రవి అధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వారని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ను చూసి పార్టీలోకి చేరామన్నారు.



## మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ

**కడప కార్పొరేషన్ జులై 8 ప్రభాతవార్త:**
మంగళవారం కడప ఓల్డ్ రిమ్స్ ఆవరణలో అల్ షిఫా మానసిక వికలాంగుల అనాధరాశ్రయము లో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ ఆధ్వర్యములో వైయస్సార్ జయంతి సందర్భంగా కడప ఎన్ఆర్ఐ



గ్రూప్ సభ్యులు పిల్లలకు ఫ్రూట్స్ బిస్కెట్స్ అందచేశారు. ఈ సందర్భంగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ప్రదాత, రైతు బంధువుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముస్లిం మైనారిటీ సోదరులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపిన మహా నేత దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రములో కడప ఎన్ఆర్ఐ గ్రూప్ సభ్యులు షేక్ గయాజ్, బాబు భై , షేక్ అన్వర్, మల్లికార్జున రెడ్డి, కువైట్ కమిటీ సభ్యులు చల్ల అమర్నాధ్ రెడ్డి, సుబ్బారెడ్డి, జమాల్ వాలి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, ప్రధాన స్పోక్ పర్సన్ మహమ్మద్ గౌస్, నార్త్ జోన్ సభ్యులు పి , సాధక్ అలీ ఖాన్ ( బన్న ) సమీర్ పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు వైఎస్ఆర్

**గాలివీడు, జులై 8(ప్రభాతవార్త):**
మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. మండల వైకాపా కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులతో కలిసి వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షుడు యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సామాన్య ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు వైఎస్ఆర్ అంచలంచెలుగా ఎదిగిన మహానేత అన్నారు. రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని ఆయన ప్రజాబలం కలిగిన నాయకుడు అన్నారు. సుదీర్ఘమైన దూరదృష్టితో వైఎస్ఆర్ సంక్షేమ పథకాలు, మరోపక్క పేదరికం వలన విద్య మధ్యలో ఆగకూడదని ఫీజురీయింబర్స్‌మెంట్, పేదవాడు కూడా ఉన్నత హాస్పిటల్ వెళ్లి వైద్యసేవలు పొందాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంగీకరించకపోయినా రైతులకు ఉచిత విద్యుత్, నేడు ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగిన నిమిషాల వ్యవధిలో అంబులెన్స్ వస్తుందంటే అది వైఎస్ఆర్ కృషినేనని ప్రజలకు అవసరమో అది గుర్తించి వాగ్దానం చేసి, అమలు చేసిన నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. అనంతరం బస్టాండు వద్ద, వెలిగల్లు పార్కు వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎస్‌కె ఖాదర్‌మొహిద్దీన్, మాజీ మార్కెట్ ఉపాధ్యక్షుడు ఆవుల నాగభూషణ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపీ ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సారా నిర్మూలన గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

**కెవిపల్లి , పీలేరు, జులై 8 ప్రభాతవార్త :**
సాలా నిర్మూలన గ్రామాలుగా తీర్చిదిద్దుదామని ఎక్సైజ్ సీఐ సి. హెచ్. సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం పీలేరు, కేవీపల్లె మండలాల్లో నవోదయం 2.0లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో 104 మంది పాత నేరస్తులను బైండోవర్ చేశామని, ఇప్పటి వరకు 70 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్ట్ చేసి 210 లీటర్ల నాటుసారా, 10 కేజీల బెల్లం ఒక ద్విచక్రవామనం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. 10,150 లీటర్ల ఊని ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరిలో మార్పు రావాలన్నాడు. సారా తయారీ, విక్రయం, నేరమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు



సహోదయం 2.0 కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు

## వైయస్సార్ కి ఘన నివాళులు అర్పించిన దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి

**ఖాజీపేట, జులై 08, ప్రభాతవార్త:**
దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఖాజీపేట మండలంలో వైకాపా నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రం అయిన ఖాజీపేట కూడలిలో ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే నేత వైఎస్సార్ అనీ, నిత్యం ప్రజాశ్రేయస్సు కోసం తపించిన వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. రైతులు ఆయన్ని అపర భగీరథునిగా భావిస్తారని, అనేక ఆనకట్టలు, జలాశయాల నిర్మాణాలు గావించి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలచిన రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరెడ్డి గంగాధర రెడ్డి, ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి, ఖాజీపేట1 ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్, కొత్తపేట గోపాల్ రెడ్డి, నాయకులు మైదుకూరు సుబ్బారెడ్డి, భూమాయపల్లి ఎంపీటీసీ బాబు రెడ్డి, మిడుతూరు సర్పంచ్ తప్పెట చంద్ర, మండల కో ఆప్షన్ మెంబర్ మున్వర్ హుస్సేన్, నాయకులు హఫీజుల్లా, మాజీ డీలర్లు పెద్ది సుబ్బారెడ్డి, నందిపాడు సుబ్బరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధాంతిపురం వైకాపా నాయకులు కుడుముల సునీల్ కుమార్ రెడ్డి, తవ్వారిపల్లె సర్పంచ్ అమరేశ్వర్ రెడ్డి, మధు రెడ్డి, అగ్రహారం శ్రీనివాసుల రెడ్డి, గాలిమిషన్ దస్తగిరి, వార్డ్ మెంబర్లు గుజ్జల మురళి, చంద్రశేఖర్ రెడ్డి, సుంకేసుల వైకాపా నాయకులు గజ్జల కేశవ రెడ్డి, దుగ్గిరెడ్డి బసన్నగారి వెంకటసుబ్బారెడ్డి, చెర్లోపల్లి రమణ, రహ్మత్తాన్ పల్లి లక్ష్మి రెడ్డి, ఓబులేసు మరియు పెద్ద ఎత్తున వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

